# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 137 VEKUVA SAMAYAM TELUGU DAILY

⋆ Mahabubnagar ⋆ Hyderabad ⋆ Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: మంగళవారం 09 జూన్ 2026





ఏడాది పూర్తి చేసుకున్న మంత్రి వివిధ దేవాలయాల్లో కార్యకర్తలు పూజలు




**సమయం ప్రతినిధి:** ఇండియా బ్లాక్ పార్టీలు దేశ రాజధానిలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే. ఈరోజు (సోమవారం) కూటమిలోని అన్నీ పార్టీల నేతలంతా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధానం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. అనంతరం ఐదు కీలక నిర్ణయాలను ఇండియా కూటమి నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఐదు నిర్ణయాలకు సంబంధించిన కీలక విషయాలను వెల్లడించారు. ఎస్ఐఆర్, నీట్–సీబీఎస్ఈ పరీక్షల వివాదం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల కష్టాలు, అణగారిన వర్గాల సమస్యల వంటి అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఇండియా కూటమి తదుపరి సమావేశం తేదీని ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ నుంచి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ నుంచి అఖిలేశ్ యాదవ్, ఆర్‌జేడీ నుంచి తేజస్వి యాదవ్ హాజరయ్యారు.




**సమయం ప్రతినిధి:** హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని, 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60–60–60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు, మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు.




**సమయం ప్రతినిధి:** ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (IGI)లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో విమానాల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం సుమారు 4:40 గంటల ప్రాంతంలో టెర్మినల్–2 సమీపంలోని విమానాల పార్కింగ్ బేల వద్ద ఈ సంఘటన జరిగింది. అంతవరకూ సాధారణంగా ఉన్న వాతావరణం నిమిషాల వ్యవధిలోనే మారిపోయింది. అకస్మాత్తుగా వీచిన భారీ గాలులు, తుపాను దాటికి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన స్టెప్స్ లాడర్ విమానాలపైకి దూసుకెళ్లింది. చూస్తుండగానే పార్క్ చేసి ఉన్న ఎయిర్‌బస్ ఏ320 విమానాలను ఢీకొట్టింది.

## ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్ ఘన ముగింపు

### విజేతలకు కప్పులు, నగదు బహుమతులు అందజేసిన మేయర్ మమత



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** మహబూబ్‌నగర్ జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన "ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్--2026" క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహించిన ముగింపు, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మమత మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం వార్తల సేకరణ, ప్రసారంలో నిమగ్నమై మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారని, ఇలాంటి క్రీడా పోటీలు వారికి ఉల్లాసం, ఉత్సాహాన్ని అందించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కప్పు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం, ముగింపు కార్యక్రమాలకు హాజరైన జిల్లా ఎస్పీ దరావత్ జానకి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సీఐ ఇజాజుద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రూ.1,674.74 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం..



**హైదరాబాద్,సమయం ప్రతినిధి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(CMC) పరిధిలో రూ. 1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ. 161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (CMC) ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 530కోట్లతో మియాపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే రూ. 308కోట్లతో శేరిలింగంపల్లి ఆర్వోబీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టారు. రూ. 65.53కోట్లతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్‌కు సీఎం రేవంత్ ప్రారంభోత్సవం చేశారు. రూ. 229 కోట్లతో ఓఆర్‌ఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు కోసం ప్రధాన వంతెన నిర్మాణం, ఓఆర్‌ఆర్ నుంచి కొత్త సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. రూ. 110కోట్లతో శంకర్‌పల్లి రోడ్ MGIT నుంచి మణికొండ వరకు పైప్ లైన్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ. 29.25కోట్లతో కొల్లూరు ఇంటర్‌చేంజ్ సమీపంలోని రెండు రైల్వే ఓవర్ హెడ్స్(=శీదీం) వరకు నాలుగు లేన్ల అప్రోచ్ ర్యాంపుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. రూ. 26.50కోట్లతో నానక్‌రామ్‌గూడ నుంచి గచ్చిబౌలి వరకు ఓఆర్‌ఆర్ ఎడమ వైపు ఉన్న ప్రధాన క్యారేజ్ వే విస్తరణకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ. 14.40కోట్లతో మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మియాపూర్‌లో 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సభకు మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమెల్యేలు అరికెపూడి గాంధీ, మాల్ రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.







సమయం
మంగళవారం 09 జూన్ 2026

# సంపాదకీయం

## ఆంధ్రా పేరుతో కంపెనీలను ద్వేషించడం ఏమిటి?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పన్నెండేళ్ల తర్వాత కూడా ఉభయ రాష్ట్రాల మధ్య వైషమ్యాలు అవసరమా? అంటే, కొంతమందికి అవసరమే! అందుకే విషయం ఎంత చిన్నదైనా తెలంగాణ వాదం తెర మీదకు వస్తోంది. తెలంగాణలో రాజకీయ అధికారం ఫలానా వాళ్ల చేతిలోనే ఉండాలని కొందరు భావించడం వల్లనే ఈ పరిస్థితి. ఈ కారణంగానే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి వాళ్లను తెలంగాణలో విలన్లుగా చూపించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. స్వపరిపాలన ఉండాలని తెలంగాణ వాదులు కోరుకోవడంలో తప్పులేదు. వాంఛనీయం కూడా! తెలంగాణ ప్రజలు కూడా తెలుగుదేశం-జనసేన పార్టీలను ఆదరించే స్థితిలో లేరు. ఈ కారణంగా ఈ రెండు పార్టీలూ తెలంగాణ రాజకీయాలకు దూరంగా ఉంటేనే మంచిది. తెలంగాణ రాజకీయాల్లో జగన్మోహన్ రెడ్డి వేలుపెట్టడం లేదు. అందుకే ఆయనను తెలంగాణ వాదులుగానీ, వారి వెనుక ఉన్న బీఆర్ఎస్‌గానీ టార్గెట్ చేసుకోవడం లేదని చెప్పవచ్చు. దీన్నిబట్టి ప్రస్తుత వివాదంలో ఎవరి ఆంతర్యం ఏమిటన్నది స్పష్టమవుతోంది. ప్రొఫెసర్ నాగేశ్వర్ సారీ చెప్పిన తర్వాత సమసిపోవలసిన వివాదం ఇంత దూరం రావడానికి... ఎవరికి వారు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నించడమే కారణం. తమ పార్టీకి ఏ రూపంలోనూ ఉపయోగపడని విషయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలదూర్చడం ఆ పార్టీ దుస్థితికి అద్దంపడుతోంది. బ్రిటీష్ వాళ్లు మన దేశాన్ని పాలించినప్పుడు మన సంపదను తమ దేశానికి తరలించుకొని పోయారు. ఆంధ్రా వాళ్లు తెలంగాణలో పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభించి లాభాలను ఆంధ్రా ప్రాంతాలకు తీసుకెళ్లడం లేదే? ఇక్కడే పెట్టుబడిగా పెడుతున్నారు కదా? తమ కంపెనీల ప్రధాన కార్యాలయాలను ఆంధ్రా ప్రాంతంలో పెట్టుకోలేదే?

ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి వాళ్లు మద్రాసులో ఉండి సినీ రంగంలో శ్రమించి కూడబెట్టుకున్న సంపదను హైదరాబాద్‌లోనే పెట్టుబడిగా పెట్టారు. మద్రాసులో వారికి పెద్దగా ఆస్తులు కూడా లేవే? అలా అని ఆంధ్రాలో కూడా లేవు. చివరకు వారు ఇక్కడి మట్టిలోనే కలిసిపోయారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు ఇక్కడ ఇల్లెందుకు? అని ప్రశ్నిస్తే ఏం సమాధానం చెబుతాం? ఆయన ఏర్పాటు చేసిన హెరిటేజ్ సంస్థ ప్రధాన కార్యాలయం కూడా హైదరాబాద్‌లోనే ఉంది కదా! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నందున అక్కడికి తరలించుకుపోలేదే?

ఎవరో పొగ రాజేశారు. ఇంకెవరో ఆజ్యం పోశారు. ఆ వేడి కొందరికి సెగ పుట్టించగా, ఇంకొందరికి చలి కాచుకోవడానికి ఉపయోగపడుతోంది. మొత్తం మీద తెలంగాణవాదం మళ్లీ తెరమీదకు వచ్చింది. కొన్ని వివాదాలు చినికి చినికి గాలి వానగా ఎలా మారతాయో చెప్పడానికి ప్రొఫెసర్ నాగేశ్వర్ -- జనసేనాని పవన్ కల్యాణ్ మధ్య ఏర్పడిన వివాదమే నిదర్శనం. మధ్యలో కాంగ్రెస్ నాయకులు కల్పించుకోవడం, దానిపై పవన్ కల్యాణ్ ఘాటుగా స్పందించడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పుష్కర కాలం తర్వాత మళ్లీ తెలంగాణవాదం చుట్టూ రాజకీయ క్రీడ మొదలైంది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో నష్టపోయింది ఎవరు? అంటే-- ప్రొఫెసర్ నాగేశ్వర్, పవన్ కల్యాణ్. కాంగ్రెస్ పార్టీకి ఎంతో కొంత నష్టం జరగగా, తెర వెనుక పాత్రకే పరిమితమైన భారత రాష్ట్ర సమితికి లాభం చేకూరిందని చెప్పవచ్చు. రెండున్నరేళ్ల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పవన్ కల్యాణ్ కలిసినప్పుడు ఫలానా సంభాషణ చోటుచేసుకుందని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్న మాటలపై మొదలైన వివాదం అటు తిరిగీ ఇటు తిరిగీ తెలంగాణవాదం వరకూ వచ్చింది. జనసేన కార్యకర్తలు నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, తాను అన్న మాటలను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రకటించారు. ఈ వివాదం అంతటితో సమసిపోలేదు. తెర వెనుక శక్తుల ప్రోద్బలంతో వివాదం కొనసాగింది. ఈ నేపథ్యంలో జనసేనాని, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యూహాత్మక తప్పిదం చేశారు. తెలంగాణ ఆవిర్భావం రోజునే హైదరాబాద్‌లో జనసేన తరఫున సభ జరపాలని ఆయన ఎందుకనుకున్నారో తెలియదు. ఈ సభకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దీంతో అదే రోజున పవన్ కల్యాణ్ విలేకరుల సమావేశంలో తన ఆవేశాన్ని వెళ్లగక్కారు. పవన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు, తెలంగాణవాదులు ప్రతిస్పందించారు. ఇద్దరు వ్యక్తుల మధ్య మొదలైన వివాదం ఆంధ్రా-- తెలంగాణ ప్రజల మధ్య వివాదంగా మారింది.

అవసరమా... అంటే!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పన్నెండేళ్ల తర్వాత కూడా ఉభయ రాష్ట్రాల మధ్య వైషమ్యాలు అవసరమా? అంటే, కొంతమందికి అవసరమే! అందుకే విషయం ఎంత చిన్నదైనా తెలంగాణవాదం తెరమీదకు వస్తోంది. తెలంగాణలో రాజకీయ అధికారం ఫలానా వాళ్ల చేతిలోనే ఉండాలని కొందరు భావించడం వల్లనే ఈ పరిస్థితి. ఈ కారణంగానే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి వాళ్లను తెలంగాణలో విలన్లుగా చూపించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తెలుగుదేశం, జనసేనలు ఆ రాష్ట్రంలో పోటీ చేశాయి. ప్రజలు తెలుగుదేశం పార్టీని కొద్దో గొప్పో ఆదరించారు. 2023లో తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండిపోయింది. అయితే, ఆ పార్టీ సానుభూతిపరులు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచారు. క్లుప్తంగా నేపథ్యం ఇదీ. తెలుగుదేశం, జనసేన వల్ల తమకు నష్టం జరుగుతుందని భావిస్తున్న వాళ్లు ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో ఏమి పని? అని తరచుగా ప్రశ్నిస్తూనే ఉన్నారు. అయితే, 2023కు ముందు బీఆర్ఎస్ శాఖను ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించినప్పుడు అక్కడ మీకేం పని అని కేసీఆర్‌ను ఇవే స్వరాలు ప్రశ్నించకపోవడంలో లాజిక్ అంతుచిక్కదు. తెలంగాణవాదులకు ఆంధ్రా వాళ్లతో పేచీ ఎక్కడ వస్తోందంటే, రాజకీయ అధికారం కోసం పోటీపడటం దగ్గరే! తెలుగుదేశం--జనసేన పార్టీలు తెలంగాణ రాజకీయాలలో వేలుపెట్టకపోతే ఏ పేచీ ఉండదు. వివిధ సందర్భాలలో ఇది రుజువైంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఆంధ్రా వ్యాపారులు, ఆంధ్రా స్వాములను ప్రోత్సహించారు కదా! రాజకీయాలలో తప్ప మిగతా విషయాలలో ఆంధ్రా వారితో తమకు పేచీ లేదన్నట్టుగా బీఆర్ఎస్ వ్యవహరించడాన్ని చూశాం. దీన్నిబట్టే ప్రాంతీయవాదం అప్పుడప్పుడూ తెర మీదకు రావడానికి కారణం ఏమిటో స్పష్టమవుతోంది కదా! స్వపరిపాలన ఉండాలని తెలంగాణవాదులు కోరుకోవడంలో తప్పులేదు.

# లక్ష్మీపల్లిలో ముమ్మరంగా బడిబాట ప్రచారం

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి: సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు

**దేవరకద్ర, (సమయం ప్రతినిధి):** బడీడు వయస్సు కలిగిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం లక్ష్మీపల్లి గ్రామంలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, మురళీధర్, సుజాతలతో కలిసి సర్పంచ్ ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించారు. మెరుగైన వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాంలు, అల్పాహారం, రాగిజావ, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు గుడ్లు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు ఉచితంగా లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలను ప్రభుత్వ




పాఠశాలల్లో చేర్పించి గ్రామ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు బలమైన పునాది వేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్, సుజాత, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జంగా చిన్నకాశన్న, పెద్దమోని ఆంజనేయులు, వెంకట్రాములు, రాజేందర్ గౌడ్, మాడమోని చెన్నయ్య, కొండయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి

## బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ లక్ష్యం: జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సత్వర చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలు తదితర సమస్యలపై తమ ఫిర్యాదులను ఎస్పీకి వివరించారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి, ఫిర్యాదులపై చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా వాటికి పరిష్కారం చూపడం కూడా పోలీసు శాఖ బాధ్యత అని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు, వృద్ధులు, సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులను ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీసు అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, బాధితుల పట్ల సానుభూతితో స్పందించాలని ఎస్పీ సూచించారు. ప్రజల్లో పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెరిగే విధంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

# ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు తీసుకోవాలి




నాగర్ కర్నూల్ ప్రతినిధి : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....... జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు ప్రధాన రోడ్లపై తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి బ్లాక్ స్పాట్‌లుగా ప్రకటించినట్లు తెలిపారు.

ప్రమాదాల తీవ్రత, తరచుదనం, వాటి కారణాలను విశ్లేషించి ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భద్రతా చర్యలను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రమాదకర మలుపులు, కూడళ్లు, వంతెనల సమీప ప్రాంతాలు, రహదారి వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు వినియోగదారులకు ముందస్తు హెచ్చరికలు అందేలా సూచిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డులు, దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక వేగమే ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్న నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రమాదకర మలుపుల వద్ద ప్రతిబింబించే హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని, పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని ఆర్ అండ్ బి, నేషనల్ హైవే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాలు, గ్రామాల సమీపంలో పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్‌లు, రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది ఒకే శాఖ బాధ్యత కాదని, రవాణా శాఖ, రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించేలా ప్రచారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, వాణిజ్య వాహనాల డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....... జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు పోలీసు శాఖ అన్ని శాఖలతో కలిసి పనిచేస్తోందన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

## బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం -- కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జానకి హెచ్చరిక

**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక పోక్సో మరియు అత్యాచార కేసుల విచారణ న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువరించింది. అలాగే బాధితురాలికి రూ.5 లక్షల బాధిత పరిహారం చెల్లించాలని ఆదేశించింది. కేసు వివరాల ప్రకారం, బాలానగర్ మండలంలోని మోతీఘన్‌పూర్ గ్రామానికి చెందిన పస్పుల నందు (29)పై నమోదైన పోక్సో కేసులో విచారణ పూర్తి కాగా, మహబూబ్‌నగర్‌లోని ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. గౌరవ న్యాయమూర్తి తమన్ రాజరాజేశ్వరి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో విజయవంతంగా నిరూపించడంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, మాజీ ఎస్ఐ విక్రమ్, కోర్టు లైజన్ అధికారులు బాలకృష్ణ, కృష్ణయ్య, శంకర్, రహీం మరియు సీడీఓ విజయ్‌కుమార్‌లను జిల్లా ఎస్పీ డి.జానకి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయ దర్యాప్తుతో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# ఏడాది పూర్తి చేసుకున్న మంత్రి వివిధ దేవాలయాల్లో కార్యకర్తలు పూజలు

మొదటి పేజీ తరువాయి

**సమయం ప్రతినిధి :** సమ తెలంగాణ రాష్ట్ర క్రీడ పశు వాడి యువజన శాఖ మాత్యులుగా పదవ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న మంత్రివర్యులు డాక్టర్ వాకిడి శ్రీహరి"దిగ్విజయంగా పూర్తయిన ఏడాది.. సందర్భంగా హర్ష మోదల వ్యక్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు క్షీరాభిషేకాలు నిర్వహించారు దైవాశీస్సులతో ప్రారంభమైన మరో అడుగు" రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ కర్మాన్ ఘాట్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజల సుఖసంతోషాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆంజనేయ స్వామి ఆశీస్సులు కోరుకున్నారు.

**గుడేబల్లూరులో....**

తెలంగాణ రాష్ట్రము రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రిగా మొదటి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బ నాగేశ్వరావు వారి కుటుంబ సభ్యులు కలసి కృష్ణ మండలం లోని గుడెబాల్లూరు గ్రామంలోని కాశి విశ్వనాథ్ శివాలయం లో ప్రతేక పూజలు అభిషేకం స్వామి వారికి అలంకరణ నైవేద్యం సమర్పించారు.

**కృష్ణ గ్రామ క్షీరలింగేశ్వరా ఆలయంలో పూజలు:**



తెలంగాణ రాష్ట్రమంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి మంత్రిగా భాద్యతలు చేపట్టి నేడు సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా స్థానిక క్షీరలింగేశ్వరా ఆలయంలో పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు షైక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ మంత్రి రానున్న రోజులలో ఇలానే ప్రజా సేవలో ఉంటూ పై ఎత్తులు ఎదగాలని, ప్రజాసేవలో నిమగ్నమై ఎన్నడూ లేని విధంగా మన జిల్లా మన ప్రాంతం అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న మీరు జీవితం లో అనేక పై పదవులు అధిరోహించాలని ఆ దేవుని తో ప్రార్థిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర,ఉప సర్పంచ్ రేష్మ, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, సిద్రం, భీంసి నాయక్, జవహర్లల్, మహాదేవ్, బాబు, మహేష్, శివ, క్షీరప్ప పాటిల్, అన్వార్, తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో......**

తెలంగాణ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టి దిగ్విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకిటి శ్రీహరి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**సాయిబాబా గుడిలో అన్నదానం :**

తెలంగాణ రాష్ట్ర మంత్రి గా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీహరి అన్న గారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**నేరడగం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు**

తెలంగాణ రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి మంత్రిగా భాద్యతలు చేపట్టి నేడు సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నేరడగం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మంత్రి రానున్న రోజులలో ఇలానే ప్రజా సేవలో ఉంటూ పై ఎత్తులు ఎదగాలని, ప్రజాసేవలో నిమగ్నమయి ఎన్నడూ లేని విధంగా మన జిల్లా మన ప్రాంతం అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న మీరు జీవితంలో అనేక పదవులు అధిరోహించాలని ఆ దేవునితో ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మల్లేపల్లి రవిరాజా ,Ex సర్పంచ్ అశోక్ గౌడ్, Ex mptc నాగప్ప, కుర్వ ఆనంద్, N కృష్ణయ్య, మక్తల్ మార్కెట్ డైరక్టర్ సుతారి బలప్ప ,వార్డ్ సభ్యులు ఉట్కూర్ అశోక్, వెంకటేష్, కలప్ప , యం నాగరాజ్ ,ఉప్పరి వెంకటేష్, అజు, sp కృష్ణా, సకిరప్ప ఎల్లప్ప, చాలీమ్, రాములు, నర్సప్ప, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నోటుబుక్కుల పంపిణీలో రవాణా సమస్యలను పరిష్కరించాలి

**ఎస్టియు**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అందించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ (డీఈఓ) మండల కేంద్రాల వరకు వాటిని పంపిణీ చేయడం పట్ల స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల విద్యా ప్రారంభ దశలోనే అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండటం సానుకూల పరిణామమని వారు పేర్కొన్నారు. అయితే మండల కేంద్రాల నుంచి మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు, అలాగే అధిక విద్యార్థులున్న ప్రభుత్వ పాఠశాలలకు ఈ పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్కులను తరలించడంలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని ఎస్టియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాధికారులు (ఎంఈఓలు) స్థాయిలో సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో ఆటో రవాణా ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు తెలిపారు. దీని కారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, కొన్ని సందర్భాల్లో గ్రామాల దూరం, రవాణా సౌకర్యాల కొరత కారణంగా పుస్తకాల పంపిణీ ఆలస్యమవుతోందని యూనియన్ నాయకులు తెలిపారు. విద్యార్థులకు సమయానికి పాఠ్యపుస్తకాలు అందకపోవడం విద్యా నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు కోరారు. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీని కేవలం మండల కేంద్రాల వరకు పరిమితం చేయకుండా నేరుగా స్కూల్ పాయింట్ వరకు ప్రభుత్వ రవాణా సౌకర్యంతో అందించాలన్నారు.

అదేవిధంగా రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం భరించాలనే విషయాన్ని వారు గట్టిగా కోరారు. ఈ విధానం అమలులోకి వస్తే ఉపాధ్యాయులపై భారం తగ్గడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు సమయానికి చేరుతాయని, విద్యా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు సతీష్, రమేష్, రవి శేఖర్, అనిల్ కుమార్ రెడ్డి, ప్రభాకర్, రఘురాం రెడ్డి, వరప్రసాద్, జంగయ్య తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికల

(సమయం ప్రతినిధి దేవరకద్ర:) చిన్న చింత కుంట మండలం ఫర్దిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి కావాలి నరేష్, కుమ్మరి ఆంజనేయులు, పూజారి మల్లేష్, కావాలి నరేందర్, కావాలి శ్రీశైలం, కుర్వ పెద్ద అంజి, మంగలి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నుండి మంగలి కరుణాకర్, మరికల్ మల్లప్ప, మంగలి రఘు, మంగలి జగదీష్, కుమ్మరి నరేష్, కావాలి నడిపి కుర్మప్ప, చాకలి నరేష్, మంగలి రాజు, ప్యాట గోవర్ధన్ తదితరులు పెద్ద ఎత్తున నేడు దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి (GMR) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.



## యాదాద్రి ఆలయంలో పలు పోస్టుల భర్తీ
## భర్తీకి ఈనెల 10, 11 తేదీల్లో ఎంపిక పరీక్షలు



**సమయం ప్రతినిధి, నల్లగొండ :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం క్యాడర్ స్ట్రెంత్‌లో ఖాళీగా ఉన్న వివిధ మతపరమైన పోస్టులను ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 10వ, 11వ తేదీల్లో ఉదయం 08 గంటల నుండి భువనగిరిలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి వాట్సాప్ సామాజిక మాధ్యమం ద్వారా, అలాగే వారి వ్యక్తిగత మొబైల్ ఫోన్లకు సమాచారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన పరిచారిక (మెయిన్ టెంపుల్), అసిస్టెంట్ పాచక (రామానుజకూటం), డోలు, శృతి, అసిస్టెంట్ పాచక (బ్రాహ్మణ సత్రం), 11వ తేదీన పరిచారిక (శివాలయం), సన్నాయి, తాళం, అసిస్టెంట్ పాచక (అన్నదానం), అసిస్టెంట్ పాచక (ప్రసాదం) సంబంధిత పోస్టుల స్వభావాన్ని అనుసరించి అభ్యర్థులకు ప్రాక్టికల్ పరీక్ష, మౌఖిక పరీక్షలు (ఇంటర్వ్యూ) నిర్వహించనున్నారు. దేవాదాయ శాఖ నియమ నిబంధనల ప్రకారం నియమించబడిన సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వ్ఏవఞఝఎ.అఅ వెబ్‌సైట్‌లో దరఖాస్తు సమయంలో నమోదు చేసిన మొబైల్ నంబర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఆన్‌లైన్‌లో వీలుపడని వారు నేరుగా దేవస్థానం ప్రధాన కార్యాలయంలో డిస్పాచ్ విభాగము నుండి హాల్ టికెట్లను.

# గ్రామసభల ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి






**గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకం**
**యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**
**చందుబట్ల గ్రామసభలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

**నాగర్ కర్నూర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చందుబట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ,గ్రామ ప్రజలతో అధికారులు ముఖాముఖి సమావేశమై గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై నేరుగా వివరాలు సేకరించారు. అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,..... గ్రామసభలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేసే వేదిక గ్రామసభ అని అన్నారు. గ్రామ ప్రజలు తమ అవసరాలు, సమస్యలను గ్రామసభలో స్వేచ్ఛగా తెలియజేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధిదీపాలు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, గ్రామసభల ద్వారా తీసుకునే నిర్ణయాలు గ్రామ ప్రగతికి దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ,........ సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. ప్రస్తుతం యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. యువత విద్య, ఉపాధి, క్రీడలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి తమ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామసభలో ఆర్డీఓ సురేష్ బాబు, డీఎస్పీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, ఎంపీడీవో చిన్నమ్మ, ఎంపీఓ రాజీవ్ ప్రసన్నకుమార్, సెక్రటరీ అన్వేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత.. చెడు రాజకీయాలను చెండాడే సైనికులవ్వాలి




**విద్య,వైద్యం,ఉపాధిలకై ఉద్యమాలకు సిద్ధం కండి**
**కె.విజయరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి**

**(సమయం ప్రతినిధి అమరచింత):** దేశ గతిని మార్చే యువత శక్తి చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా నీతి నిజాయితీ సేవా దృక్పథానికి కలంఖంగా మారిన చెడు రాజకీయ వ్యవస్థను చెండాడే సైనికులు దేశ యువత కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వనపర్తి జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు మాట్లాడుతూ పాలకులు దశాబ్దాల తరబడి యువతను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా మాత్రమే ఉపయోగిస్తూ యువత ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత యువత శక్తి యుక్తులు నిర్వీర్యం చేసే విధానాలను అవలంబించడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.60 శాతం పైగా యువత ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. యువత నైపుణ్యాలను గుర్తించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా బానిసలుగా మారుస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని 12 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కులం, మతం, ప్రాంతీయ విద్వేషాలతో యువత మెదల్లను కల్మషం చేస్తున్నారని అన్నారు.జాతీయ సమగ్ర యువజన విధానం ప్రకటించాలని, యువతకు ఎలాంటి బ్యాంకు షూరిటీలు లేకుండా స్వయం ఉపాధి రుణాలు అందివ్వాలని, ప్రతి నియోజకవర్గంలో నూతన పరిశ్రమలు నెలకొల్పి స్థానికుల యువతీ యువకులకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రాథమిక హక్కులైన విద్యా వైద్యం ఉపాధి హక్కులకై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. డి.కుతూబ్, ఏఐవైఎఫ్ నాయకులు నరసింహ, మహిమూద్,శ్రీకాంత్,రవి, చంద్రయుడు,నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఆర్థిక అసమానతలు పెంచుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలి




వనపర్తి : ఈరోజు పాన్గల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (TUCI) పాన్గల్ , విపనగండ్ల సంయుక్త మండల క్లాసులకు మండల అధ్యక్షుడు సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

TPTFజిల్లా ప్రధాన కార్యదర్శి కొంకలి వెంకటనారాయణ ప్రారంభించారు.

TUCI జిల్లా కార్యదర్శి పి అరుణ్ కుమార్,ఫ్రూఖీ జిల్లా కార్యదర్శి వెంకట్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరించే మూలంగా ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి కార్మిక వర్గంలో పేదరికం పెరగడానికి కారణమన్నారు. దేశంలో లక్షలు పరిశ్రమలు మూతపడడానికి పాలకవర్గాల విధానాలే కారణమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగక కనీస వేతనాలు అమలు కాని పరిస్థితిలో 73 షెడ్యూల్ జీవోలు రద్దు చేసిన ముఖ్యమంత్రి కోటి 11 లక్షల మందికి 14,000 నుంచి 20వేల జీతాలు పెంచి నేను అద్భుతాలు సృష్టించా అని చెప్పడం అంటే కార్మిక వర్గాన్ని మోసం చేయడమే అన్నారు. కార్మిక సంఘాలు కనీస వేతనాలు 26,000 పెంచాలని అనేక సంవత్సరాలు పోరాడుతున్న సమ్మెలు చేస్తున్న సుప్రీంకోర్టు హైకోర్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలని ఆదేశించిన అమలు చెయ్యని పాలకవర్గాలు కార్మిక వర్గంపై కొత్త లేబరు కోడ్స్ పేరుతో బిజెపి ప్రాంత ముఖ్యమంత్రిలు 12 గంటలకు పెంచడం అంటే కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి లైసెన్స్ ఇవ్వడమే పెట్టుబడుదారులకు అన్నారు. మొన్న పెంచిన జీతాలలో 60 వేల మంది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ వర్కర్లు గుర్తుకు రాలేదా అని రాష్ట్ర ముఖ్యమంత్రినీ ప్రశ్నించారు. దేశంలో 50 కోట్ల మందికి ఎలాంటి చట్టాలు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వాలు కనీసం అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయని పరిస్థితిలో కార్మికులు ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నాలుగు లక్షల పరిశ్రమలు మూతపడే అన్నారు అందులో పనిచేసిన కార్మిక వర్గం తీవ్ర నష్టపోయిందన్నారు. కార్మిక వర్గం ఈ మధ్యకాలంలో జరిగిన బెంగుళూరులో బట్టల కార్మికులు, పూణే మారుతి కారు కార్మికుల పోరాటాలు, ఢిల్లీ దగ్గర నోయిడా కార్మికుల పోరాటాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు కార్మిక వర్గం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ పరిస్థితులు కర్తవ్యాలు అనే అంశం మీద P.అరుణ్ కుమార్, మూఢనమ్మకాలు అనే అంశం మీదుUCI జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి బోయిన్పల్లి గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో TPGPWU జిల్లా అధ్యక్షులు ఎదుట్ల కురుమయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కే రాజు,గంగమ్మ, మహేష్,పెంటన్న,గోవిందమ్మ, నాగమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీష్మ, బాలస్వామి, శాంతన్న, శంకరమ్మ, గోవిందు, స్వామి, రాజు,సిద్ధన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-డీఈవో విజయకుమారి



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సూచించారు.సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో అన్ని మండలాల విద్యాధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం పురోగతిని సమీక్షిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, ఏపీసీలు, తల్లిదండ్రుల సహకారంతో పెద్ద ఎత్తున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్త ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు అంశంపై కూడా చర్చించారు. విద్యాశాఖలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాల అమలు, పురోగతిపై సమీక్ష నిర్వహించి లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యాశాఖకు మంచి పేరు తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏడి అనురాధ, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఏఎంఓ శ్రీనివాస్, జీఈసీవో అశ్రఫ్ ఖాద్రీ, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, డీఎస్‌వో షంషీర్, అన్ని మండలాల విద్యాధికారులు, డీఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు.. అమ్మ, నాన్న, అక్కపై కత్తితో దాడి చేసిన 16 ఏళ్ల బాలుడు




అనంతరం తానూ గొంతు కోసుకున్న బాలుడు (కర్ణాటక), జూన్ 8. (వార్త నిర్భయం) ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన ఓ 16 ఏళ్ల బాలుడు, గేమ్స్ ఆడొద్దని మందలించిన కుటుంబ సభ్యులపై కత్తితో దాడి చేసి తీవ్ర విషాదానికి కారణమైన ఘటన కర్ణాటక రాష్ట్రంలోని కొప్పళ జిల్లా గంగావతి పట్టణంలో వెలుగుచూసింది. ఈ ఘటన ఆదివారం రాత్రి జరిగినట్లు స్థానిక సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గంగావతికి చెందిన వెంకట నాయుడు (48), ఆయన భార్య సౌజన్య, కుమార్తె ప్రగతి (20), కుమారుడు కలిసి నివాసం ఉంటున్నారు. బాలుడు గత కొంతకాలంగా మొబైల్‌లో ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడ్డాడని, చదువు మరియు కుటుంబ విషయాలను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీనిపై తల్లిదండ్రులు తరచూ మందలించేవారని సమాచారం.ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఇంట్లో మరోసారి ఆన్‌లైన్ గేమ్స్ విషయంలో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కోపోద్రిక్తుడైన బాలుడు ఇంట్లో ఉన్న కత్తితో తండ్రి వెంకట నాయుడు, తల్లి సౌజన్య, అక్క ప్రగతిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. దాడిలో వెంకట నాయుడు, ప్రగతి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, తల్లి సౌజన్య తీవ్రంగా గాయపడింది. దాడి అనంతరం బాలుడు కూడా తన గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం గాయపడిన తల్లి, కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలుడు ఆన్‌లైన్ గేమింగ్‌కు ఎంతవరకు బానిసయ్యాడు? కుటుంబంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? మానసిక ఒత్తిడి ఏమైనా ఉందా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడుతున్న యువతలో మానసిక ఆందోళనలు, కోపావేశాలు పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణతో పాటు, వారితో మానసికంగా దగ్గరగా ఉండాలని సూచిస్తున్నారు.

# సఖి కేంద్రంలో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి





**సిబ్బంది నిబద్ధతతో పని చేయకుంటే కఠిన చర్యలు. సఖి కేంద్రం సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**సమయం ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం గద్వాలలోని సఖి కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్, తదితర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయకపోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని మండిపడ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరపున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## వాకిటి శ్రీహరి మంత్రి పదవి ఏడాది పూర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్



అమరచింత : మక్తల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి .డా. వాకిటి శ్రీహరి మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశాల మేరకు అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. రాధ అరుణ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంత్రి సుదీర్ఘ ఆయురారోగ్యాలతో మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యాం కుమార్, కోఆప్షన్ సభ్యులు తోఫిక్, కాంగ్రెస్ నాయకులు జింక రవి యాదవ్, మహిపాల్, చిన్న, చిరంజీవి, అశ్వక్, అనిఫ్, శాంతి వర్ధన్, దిల్ రాజు, అశోక్, విక్రమ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని సన్మానించిన డాక్యుమెంట్ రైటర్స్



**(సమయం ప్రతినిధి వనపర్తి) :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యక్తిగత పని మీద సబ్ రిజిస్టర్ కార్యాలయాన్నికి వచ్చిన సందర్భంగా రిజిస్టార్ చంద్రశేఖర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి కార్యాలయ పనితీరు గూర్చి వివరించి ఇంకా కొన్ని మౌలిక వసతులు అందుబాటులోకి రావాలని వివరించారు. రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ ఆధ్వర్యములో నిరంజన్ రెడ్డి నీ సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని హంగులతో రాష్ట్ర స్థాయి లో ఆదర్శవంతమైన కార్యాలయాన్ని నిర్మిస్తామని అన్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రైటర్స్ మరియు వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరించి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట కూతురు తేజస్విని, నాయకులు వాకిటి. శ్రీధర్,నందిమల్ల అశోక్,సయ్యద్.జహంగీర్, బాగ్యరాజ్,అరుణ్ యాదవ్,ఇమ్రాన్, ముని కుమార్,అలీమ్ తదితరులు ఉన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మహిళా శక్తికి 553 ఆర్టీసీ బస్సుల పంపిణీ

హైదరాబాద్ : మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు కేటాయించనుంది. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ బస్సులను మహిళా సంఘాలకు సీఎం రేవంత్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌తోపాటు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సీఎస్ రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిట్టింగ్, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, భద్రత తదితర అంశాలపై ఉన్నతాధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి

**పెంచిన పొటాష్, కాశీప్లేక్స్ ఎరువుల ధరలను తగ్గించాలి.**
**రైతులకు ఉచితంగా పురుగుల మందులను, ఎరువులను ఉచితంగా ప్రభుత్వమే అందించాలి.**
**చెరుకు రైతులకు ఎకరాకు 6బస్తాల యూరియా ఇవ్వాలి.**
**రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుదాం..**
**అఖిల భారత ఐక్య రైతు సంఘం (AIUKS)**




**(సమయం ప్రతినిధి వనపర్తి) :** రైతులకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని, పెంచిన పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని తదితర డిమాండ్ లతో ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు కార్యక్రమం నిరసన నిర్వహించి,అనంతరం జిల్లా కలెక్టర్ గారికి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా AIUKS జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె రాజన్న ,జీ వెంకటయ్య లు మాట్లాడుతూ... రోజు రోజుకు వ్యవసాయానికి సంబందించిన ఉత్పాదక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ముఖ్యంగా పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల ధరలను విపరీతంగా పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం మద్దతు ధరలను పెరుగుతున్న పెట్టుబడులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం చేయడం లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు 2026 సం" ఖరీఫ్ పంటలకు సంబంధించి వరికి 72/- ,మొక్కజొన్న 10/- ,పెసర 12/- రూ" ఈలాగా నామమాత్రంగా నిర్ణయం చేసిందని వాపోయారు. పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని, స్వామినాథన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మరియు ప్రభుత్వమే రైతులకు ఉచితంగా విత్తనాలను,పురుగు మందులను అందజేయాలని మరియు ఇండో – అమెరికా అసమాన ఒప్పందం వలన దేశంలో వ్యవసాయ ఉత్పత్తి దెబ్బ తింటుందని కాబట్టి అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రైతులు సాగు చేస్తున్న చెరుకు కు ఎకరానికి 6 బస్తాలు యూరియా ఇవ్వాలని యూరియా బుక్ చేసుకోవాలంటే ప్రభుత్వ యాప్ పనిచేయడం లేదని వెంటనే యాప్ పునరుద్ధరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , ఉపాధ్యక్షులు వాసారెడ్డి , కోశాధికారి చంద్రసేన రెడ్డి, వినోద్, వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు,నగేష్ , రైతులు పాల్గొన్నారు.

# అమరచింతలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక : పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



**(సమయం ప్రతినిధి అమరచింత) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ (Action plan) విస్తృత స్థాయి అభివృద్ధి మరియు సంక్షేమ గ్రామసభలి లి4వ వార్డ్ 5వ వార్డులలో నిర్వహించారు.వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్ ఆధ్వర్యంలో అమరచింత మున్సిపాలిటీ మండల కేంద్రంలోని 4వవార్డ్ 5వ వార్డులో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ న్యారల్ నజీబ్. మేనేజర్ మహమ్మద్ యూసుఫ్ నిర్వహించినటువంటి కార్యక్రమానికి అమరచింత మున్సిపాలిటీ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ లిఅమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఎస్. రాధ అరుణ్ కుమార్ 4వ వార్డ్ కౌన్సిలర్ జె. వనిత ప్రకాశం. కో ఆప్షన్ సభ్యులు ఎస్.అజయ్ గారు. మహిళా సంఘాలు అంగన్వాడీ టీచర్లు అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో నడిపేందుకు నిరంతరం పని చేస్తామని తెలియజేశారు. అలాగే వార్డులో సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకు వెళ్తే సానుకూలంగా స్పందించి. వార్డు సమస్యలన్నిటిని తొందర్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యాం కుమార్ గారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జె ప్రకాశం. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జింక రవి యాదవ్. మైపాల్ . గోపి గారు. శాంతి వర్ధన్ గారు. దిల్ రాజ్,. అశోక్ ప్రవీణ్. దిలీప్. సతీష్ . ఫ్రాంక్లిన్. యశ్వంత్ . అమరచింత కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా కార్యాలయంకు స్థలం కేటాయించాలి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్



జోగులాంబ : బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్ అధికారులను కోరారు. దేశ రాజకీయ పార్టీలలో బహుజన్ సమాజ్ పార్టీ మూడవ అతిపెద్ద రాజకీయ పార్టీ అని సందర్భంగా ఆయన అధికారులకు విన్నవించారు. కార్యాలయానికి జిల్లా కేంద్రంలో స్థలానికి కేటాయించాలని ఈ మేరకు బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలకు స్థలాన్ని కేటాయించిన తమ పార్టీకి కూడా స్థలాన్ని ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు స్థలానికి కేటాయించాలని సందర్భంగా అధికారులను కోరారు. తక్షణ చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, జిల్లా కోశాధికారి పరుశురాం, మరియు అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు ఇతరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వల భద్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి







**ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియపై ఆకస్మిక తనిఖీ**
**జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ మండలంలోని చందుబట్ల గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో నిల్వ ఉంచిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సోమవారం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం నిల్వలు, వాటి భద్రత, నిర్వహణ విధానాలను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో నిల్వ చేసిన వరి ధాన్యం వివరాలను సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ధాన్యం నిల్వ చేసే గోదాముల సామర్థ్యం, తేమ శాతం, నాణ్యత పరిరక్షణ చర్యలు, రవాణా ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలపై అధికారులు ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడు తూ....... వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యానికి ఎలాంటి నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నిల్వల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, రైతుల శ్రమకు తగిన విలువ దక్కేలా ధాన్యం నాణ్యతను కాపాడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల నుంచి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేసి, రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా డేటా నమోదు ప్రక్రియను సకాలంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలు అందిస్తూ, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అలాగే నిల్వల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం నిల్వ కేంద్రాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ,...... ధాన్యం నిల్వ కేంద్రాలు, గోదాముల వద్ద భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిల్వల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, రైతుల కష్టార్జిత పంట భద్రంగా నిల్వ ఉండేలా అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరపాలక శాఖ అధికారి నరసింహారావు, డి ఎం సివిల్ సప్లై రాజేందర్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లు ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం, ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి




దేవరకొండ ఎంఈఓకి ఏబీవీపీ వినతి”

**దేవరకొండ, (సమయం ప్రతినిధి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో దేవరకొండ మండల విద్యాశాఖాధికారి ( ఎంఈఓ) ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ విద్యార్థుల హక్కుల పరిరక్షణకు సంబంధించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, ఫర్నిచర్ ఇతర విద్యా సౌకర్యాల లోపంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు ఇతర విద్యా సామగ్రి అందేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును తప్పనిసరిగా అమలు చేసి, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పై సమస్యలపై విద్యాశాఖ వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్, టౌన్ జాయింట్ సెక్రెటరీ గుండాల శివరామరాజు, యలమల హేమ సుందర్, శంకర్, రాకేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు 10 లక్షల బీమా కల్పించాలి

**అఖిలభారత ప్రగతిశీ ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్**

అమరచింత : అమరచింత మండలం కొంకన్వాన్ పల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనిని రద్దు చేయడం కోసం అనేక కొర్రీలు పెడుతుందని కూలీలకు పనిలేకుండా చేస్తుందని పని భద్రత కోసం కూలీ సంఘాల ఆధ్వర్యంలో సాధించుకున్న ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులతో ఈ పనులను కొనసాగించాలని వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని 600 రూపాయల కూలి పెంచాలని వారం వారం కూలి ఇవ్వాలని 12,000 జీవనభృతి ఇవ్వాలని వ్యవసాయ కూలీలకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కూలీలందరికీ వైద్య సౌకర్యం కల్పించాలని పనిచోట వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గొల్ల రాజు చెన్నప్ప గోవిందు శాంతమ్మ ఫకీర్ అన్న కాంతమ్మ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దించుకునే ప్రక్రియను వేగవంతంగా కొనసాగించాలి



**–అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్.**

**వనపర్తి సమయం ప్రతినిధి :** వనపర్తి జిల్లా నుండి కేటాయించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లాలోని జగదంబ, జోగులాంబ, శ్రీ వేంకటేశ్వర మరియు శ్రీ బాలాజీ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన ధాన్యం ఈ మిల్లులకు కేటాయించిన నేపథ్యంలో, అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద లారీల నిలిపివేతను తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను తక్షణమే పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ దిగుమతి సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సంబంధిత రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులు మరియు రైస్ మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో ‘నిధుల’ మాయాజాలం: సామాన్యులపై ‘మెయింటెనెన్స్’ భారం!



సమయం ప్రతినిధి: గద్వాల జిల్లా మల్దకల్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ కార్యాలయాల దైనందిన ఖర్చుల కోసం సర్కారు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి దారుణంగా మారింది. మల్దకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ నిధులు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి కరెంట్ బిల్లుల నుండి కంప్యూటర్ల నిర్వహణ వరకు బడ్జెట్‌లో గ్రాంట్లు మంజూరవుతున్నప్పటికీ, ఇక్కడ పనుల కోసం వచ్చే సామాన్య ప్రజల నుండే సిబ్బంది దౌర్జన్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎండల్లో అల్లాడుతున్న జనం....చుక్క నీరు కూడా దొరకని వైనం**

వివిధ పనుల నిమిత్తం మల్దకల్ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు, రైతులకు కనీసం తాగడానికి చుక్క మంచి నీరు కూడా దొరకని దుస్థితి ఇక్కడ నెలకొంది. సుదూర ప్రాంతాల నుండి ఎండ తీవ్రతను తట్టుకుంటూ గంటల తరబడి వేచి చూసే అర్జీదారులు, తాగేందుకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో వాటర్ ప్లాంట్ లేదా కనీసం వాటర్ క్యాన్లు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. దీంతో దాహం వేస్తే బయటకు వెళ్లి ప్రైవేట్ షాపుల్లో కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

టీల నుండి.. ప్రింటర్ రిఫిల్లింగ్ వరకు బయటి సొమ్ముతోనే

సాధారణంగా కార్యాలయ నిర్వహణకు అవసరమైన కాగితాల (పేపర్ బండిల్స్) కొనుగోలు, ప్రింటర్ల ఇంక్ రీఫిల్లింగ్, మరియు స్టేషనరీ ఖర్చులను ప్రభుత్వం ఇచ్చే వార్షిక గ్రాంట్ల నుండి భరించాలి. కానీ, మల్దకల్ తహసీల్దార్ ఆఫీసులో మాత్రం కథ అడ్డం తిరిగింది. ధరణి సమస్యలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్ల కోసం వచ్చే పేద రైతులు, సామాన్యులపై సిబ్బంది అదనపు భారం మోపుతున్నారు. ఆఫీసుకు పనిమీద వచ్చే వారినుండి టీ ఖర్చులు, జీరాక్స్ పేపర్ల బండిళ్ల కొనుగోలుకు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతేకాకుండా, కార్యాలయానికి వచ్చే కొందరు పెద్దమనుషులు, సిబ్బంది తాగే ‘టీ’ల బిల్లులను సైతం పనుల కోసం వేచి చూసే ప్రజల అకౌంట్లలోనే నెట్టేయడం ఇక్కడి కార్యాలయంలో నిత్యకృత్యంగా మారింది.

**కాగితాలపైనే నిధులు..మరి అక్రమార్కుల జేబుల్లోకా?**

రెవెన్యూ శాఖ నిబంధనల ప్రకారం ప్రతీ ఆర్థిక సంవత్సరంలో తహసీల్దార్ కార్యాలయాలకు ‘కంటింజెన్సీ మరియు ఆఫీస్ మెయింటెనెన్స్’ కింద బడ్జెట్ విడుదలవుతుంది. బడ్జెట్ నిధులు సక్రమంగా విడుదలవుతున్నప్పుడు, కనీసం తాగడానికి నీళ్లు కూడా పెట్టకుండా ప్రజల సొమ్ముతో ఆఫీస్ నడపాల్సిన అవసరం ఏమొచ్చిందని పలు సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తూ, కార్యాలయ కనీస అవసరాలను సామాన్యుల ముక్కు పిండి వసూలు చేయడంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వస్తున్నాయి.

**విచారణ జరపాలని డిమాండ్**

మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా వచ్చిన ప్రభుత్వ వార్షిక గ్రాంట్లపై, వాటి ఖర్చులపై సమగ్ర విచారణ జరపాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేద ప్రజలను పీడించి వసూలు చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్యాలయ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక ఆడిటింగ్ నిర్వహించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల కలెక్టరేట్ ముట్టడికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నారు.

# విజయవంతంగా సాగుతున్న "ప్రజా పాలన బస్సు యాత్ర







(సమయం ప్రతినిధి గద్వాల) : నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక బస్సు యాత్ర" జోగులాంబ గద్వాల జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసుకొని నేడు వనపర్తి జిల్లాలో ప్రవేశించింది. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూలిఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు ఈ బస్సు యాత్ర ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత మరియు సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఈ బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు, హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు రాజ్యాంగ హక్కులు, విద్యా అవకాశాలు, ఉపాధి పథకాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమాజంలోని వెనుకబడిన వర్గాలు తమ హక్కుల పట్ల చైతన్యవంతులై ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప , మాజీ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని యాత్రకు తమ మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: మల్దకల్ MEO

**విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ**
**ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది**



సమయం ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని MRC (సమావేశాల కార్యాలయం) ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి (MEO) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని వీజూ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక రకాల వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తోందని గుర్తుచేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని వివరించారు. తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (HM), ఉపాధ్యాయ బృందం, 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' వీ=జ సిబంది విజయ్, వెంకటేష్ , పరమన్న, పద్మ, నర్సమ్మ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో నూతన ప్రవేట్ స్కూల్‌ను ప్రారంభించిన చిన్నారెడ్డి
## ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు



(సమయం ప్రతినిధి వనపర్తి) : వనపర్తి పట్టణ కేంద్రం 6 వ వార్డులో నూతన ప్రవేట్ వశిష్ట స్కూల్ ను యజమాన్యం పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై స్కూల్ ను ప్రారంభించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది వంటిది అని అన్నారు. మంచి విద్యతోనే దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులను తయారు చేయగలం అని అన్నారు. వశిష్ట పాఠశాల ఈ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు. ఆధునిక విద్యతో పాటు నైతిక విలువలను కూడా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాలి అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, బాధ్యత మరియు సేవాభావాన్ని అలవర్చుకునే వాతావరణాన్ని కల్పించాలని అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించే విధంగా స్కూల్ యజమాన్యం శ్రద్ధ చూపించాలి అని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు. వశిష్ట ప్రైవేట్ స్కూల్ విద్యా రంగంలో చిరస్థాయిగా నిలిచే సంస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న అని అన్నారు. వశిష్ట పాఠశాల నుంచి భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు మరియు నాయకులు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. వశిష్ట పాఠశాల యజమాన్యాన్ని చిన్నారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి 6 వ వార్డు కౌన్సిలర్ పీతంబర్ నాయక్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నారాయణ ,సీనియర్ నాయకులు రామ్ జి నాయక్, సిరివాటి సురేష్,బాల్ రాజు, చెన్నయ్య, ఆంజనేయులు, నాగ రాజు, వంశీ, పూల్యా నాయక్, గోపాల్, శేఖర్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో

మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్ర కార్యాలయం ఎంపిక చేసిన 85 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ-ప్రైమరీ) ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఆయాల నియామకానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను జూన్ 5 నుంచి జూన్ 12 వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేదా మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయాల్లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపిక చేసిన పాఠశాలల జాబితా, అర్హతలు, ఇతర వివరాలు జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ అయిన palamurubadi.in జిల్లా కలెక్టర్ కార్యాలయం నోటీస్ బోర్డు, అలాగే ఎంఈఓ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఆయా పోస్టులకు కనీసం 7వ తరగతి విద్యార్హత, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్మీడియట్ అర్హత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రీ-ప్రైమరీ శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చెల్లించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి, ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తుల వివరాలను కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లో నిరంతరం నవీకరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో మున్సిపల్, ఎక్సైజ్, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమం, గృహనిర్మాణం, భూసర్వే, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, నీటిపారుదల, పోలీసు తదితర శాఖలకు సంబంధించిన 104 దరఖాస్తులు స్వీకరించారు.

**సెన్సస్ నమోదుపై సమీక్ష**

ప్రజావాణి అనంతరం జిల్లాలో జరుగుతున్న జనాభా గణన (సెన్సస్) పురోగతిపై అదనపు కలెక్టర్ హరిప్రియ వెబెక్స్ ద్వారా మండల తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 82.17 శాతం హౌస్ లిస్టింగ్ పూర్తయిందని తెలిపారు. వెనుకబడిన మండలాలు, మున్సిపాలిటీల్లో సోమవారం సాయంత్రానికల్లా 100 శాతం నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.

**బడిబాటపై ప్రత్యేక దృష్టి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నమోదు శాతం ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు కానున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం, ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభలు, మండల స్థాయి సమావేశాలు, ఇతర ప్రజా వేదికల ద్వారా ఈ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 75 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత శిక్షణను విద్యార్థులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, డీఆర్వో నిర్మల, జడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి :** వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులను మోసం చేస్తూ నకిలీ, నాసిరకం విత్తనాలను మార్కెట్లో విక్రయించే వ్యాపారులు, డీలర్లు, సంస్థలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కలెక్టర్ విత్తనాల దుకా ణాల పర్యవేక్షణ బృందాలు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విత్తనాలు, ఎరువుల సరఫరా మరియు పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. విత్తనాలు, ఎరువుల లభ్యత, పంపిణీ విధానం, నిల్వల పరిస్థితి, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు అమ్మకాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...... రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన విత్తనాల విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు అవి ఆధారాలుగా ఉపయోగపడతాయని, నకిలీ విత్తనాలు లేదా నాసిరకం ఉత్పత్తుల వల్ల రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తామని, అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలను పాటించని సంస్థల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న వ్యవసాయ రంగంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలి, నాణ్యమైన విత్తనాలను ఎలా ఎంపిక చేసుకోవాలి, ప్రభుత్వ మార్గదర్శకాలు ఏమిటి వంటి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీ, వ్యవసాయ అధికారులతో, మండల స్థాయిలో సీఐ, ఎస్సై, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో టాస్క్‌ఫోర్స్ బృందాలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు, గోదాములు, డీలర్ల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే నిఘా సమితులు రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.... వ్యవసాయ అవసరాల పేరుతో అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, నిల్వదోపిడీ వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సంస్థలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను మోసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరైన సమయంలో, సరైన ధరలకు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో నమ్మకాన్ని పెంపొందించడం, రైతుల హక్కులను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులో ఉంచడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, నకిలీ విత్తనాల సరఫరాదారులపై ఉక్కుపాదం మోపి రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకా ప్రయోజనాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచారం నిర్వహించాలి



**వనపర్తి. సమయం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా బలమైన సంకల్పంతో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చేపట్టిన రథయాత్ర సోమవారం వనపర్తి జిల్లాలోకి జిల్లాలోకి ప్రవేశించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి. పెబ్బేరు పట్టణంలో బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు బస్సులో ప్రయాణం చేస్తూ పెబ్బేరు పట్టణంలోని వీధుల గుండా పర్యటించారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి ఎంతగానో తోడుపాటునందిస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అండగా నిలబడుతుందన్నారు.

**పెబ్బేరుల 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు**

వనపర్తి పెబ్బేరు : మున్సిపాలిటీలలో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం లాంటి అనేక పథకాలను చేపట్టి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చేపట్టిన రథయాత్ర కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలలో ముగించుకుని నేడు వనపర్తికి రావడం ఆనందదాయకమని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బోయల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, గోపాల్పేట మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్యశీల రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా బాధ్యత : జిల్లా ఎస్పీ



**వనపర్తి :** ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఎస్పీ నేరుగా వినతులు స్వీకరించారు. బాధితులు వివరించిన సమస్యలను ఓర్పుతో విన్న ఆమె, ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు చేసిన ప్రజలకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరగాలని ఎస్పీ గారు సూచించారు. బాధితుల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తూ, చట్టపరమైన రీతిలో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 09 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో

లి 01 భార్యాభర్తల వివాదానికి సంబంధించిన ఫిర్యాదు
లి 04 భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు
లి 04పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ తీరు పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ సమస్యలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందన్నారు.

## కేంద్ర రైతు వ్యతిరేక విధానాలపై ఏఐయుకేస్ నిరసన ఆందోళన

**వనపర్తి :** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐయుకేఎస్ జాతీయ కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆ సంస్థ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రైతులకు సరఫరా చేసే కాంప్లెక్స్ ఎరువుల ధరలను ప్రభుత్వం రెండు మూడింతలు పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో మార్కెట్లో ఆన్లైన్ సమస్యతో యూరియా దొరకడం లేదని వాపోయారు. కనుక వ్యవసాయ శాఖ ద్వారా యూరియా సరఫరా చర్యలు చేపడుతూనే రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు దేశంలోని కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు గాను వరి మొక్కజొన్న పెసర చెరుకులకు నామమాత్రంగా నిర్ణయం చేసిందని ఇది వ్యవసాయ రంగ సంక్షోభంకు కారణంఅవుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని ఈ విషయంలో తమ ఏఐయుకేఎస్ జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాకు పిలుపునిస్తూ నిర్వహిస్తుందన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085